pending scan


रजिस्ट्री सं डी—२२१
Registered No. D-221
రిజిస్ట్రి సంఖ్య డి--221

मूल्य रु 5.00 पैसे
[Price Rs. 15.00 Paise.
మూల్యము : రూ. 15.00 పైసలు


# भारत का राजपत्र
# The Gazette of India
# భారత రాజపత్రము

असाधारण
**EXTRAORDINARY**
అసాధారణ

भाग XVI अनुभाग 1
**Part XVI Section 1**
భాగము XVI అనుభాగము 1

प्राधिकार से प्रकाशित
**PUBLISHED BY AUTHORITY**
ప్రాధికారము ద్వారా ప్రచురింపబడినది


| | | | | |
|---|---|---|---|---|
| सं २ | नई दिल्ली | सोमवार | ४ जूलई २०११/२३ जेष्ठा | खण्ड १९ |
| No. 2 | New Delhi | Monday | 4 July, 2011/23 Jyeshtha | Vol. 19 |
| సంఖ్య 2 | న్యూఢిల్లీ | సోమవారము | 4 జూలై 2011 / 23 జ్యేష్ఠ | సంపుటము 19 |


## MINISTRY OF LAW AND JUSTICE
## (LEGISLATIVE DEPARTMENT)

New Delhi, 22nd March, 2011/Chaitra, 1933 Khara.

The Translation in Telugu of the following Acts namely:-

(1) The Advocates Act, 1961 [Act No.25 of 1961] (2) The Child Labour (Prohibition and Regulation) Act, 1986 [Act No. 61 of 1986] (3) The Designs Act, 2000 [Act No.16 of 2000] (4) The Commissions for Protection of Child Rights Act, 2005 [Act No. 4 of 2006] and (5) The State Emblem of India (Prohibition of Improper Use) Act, 2005 [Act No.50 of 2005] are hereby published under the authority of the President and shall be deemed to be the Authoritative Texts thereof in Telugu under Clause (a) of Section 2 of the Authoritative Texts (Central Laws) Act, 1973 (Act 50 of 1973).

J-152-1

## శాసన మరియు న్యాయపాలన మంత్రిత్వ శాఖ

## (శాసన నిర్మాణ విభాగము)

ఈ క్రింది చట్టములు, అనగా,

(1) అడ్వకేట్ల చట్టము, 1961 (1961లోని 25వ చట్టము) (2) బాల శ్రామికుల (నిషేధ మరియు క్రమబద్ధీకరణ) చట్టము, 1986 (1986లోని 61వ చట్టము) (3) డిజైనుల చట్టము, 2000 (2000లోని 16వ చట్టము) (4) బాలల హక్కుల రక్షణ కమీషన్ల చట్టము, 2005 (2006లోని 4వ చట్టము) మరియు (5) భారత ప్రతీక (అనుచితముగా ఉపయోగించుటను నిషేధించుటకైన) చట్టము, 2005 (2005లోని 50వ చట్టము)ల యొక్క తెలుగు అనువాదములను రాష్ట్రపతి ప్రాధికారము క్రింద ఇందుమూలముగా ప్రచురించడమైనది. ఆ చట్టములకు గల ఈ అనువాదములను ప్రాధికృత పాఠముల (కేంద్ర శాసనముల) చట్టము 1973 (1973లోని 50వ చట్టము) యొక్క 2వ పరిచ్ఛేదములోని ఖండము (ఏ) క్రింద, ప్రాధికృత తెలుగు పాఠములైనట్లు భావించవలెను.

# బాల శ్రామికుల (నిషేధ మరియు క్రమబద్ధీకరణ) చట్టము, 1986

(1986లోని 61వ చట్టము)

[23 డిసెంబరు, 1986]

*కొన్ని ఉద్యోగాలలో బాలలను నియోగించుటను నిషేధించుటకు, కొన్ని ఇతర ఉద్యోగాలలో బాలల పని పరిస్థితులను క్రమబద్ధీకరించుటకైన చట్టము.*

భారత గణరాజ్యము యొక్క ముప్పది ఏడవ సంవత్సరములో పార్లమెంటు, ఈ క్రింది శాసనము చేసినది:-

## భాగము - I

## ప్రారంభిక

సంగ్రహనామము, విస్తరణ మరియు ప్రారంభము.

1.(1) ఈ చట్టమును బాలశ్రామికుల (నిషేధ మరియు క్రమబద్ధీకరణల) చట్టము, 1986 అని పేర్కొనవచ్చును.

(2) ఇది యావద్భారతదేశమునకు విస్తరించును.

(3) ఈ చట్టములోని భాగము-III లోనివి కానట్టి నిబంధనలు వెంటనే అమలు లోనికి వచ్చును. మరియు భాగము-III లో నిబంధనలు, కేంద్రప్రభుత్వము అధికారిక రాజపత్రములో అధిసూచన ద్వారా నియతముచేయునట్టి తేదీన అమలు లోనికి వచ్చును మరియు వివిధ రాజ్యములకు, వివిధ తరగతులకు లేక వ్యవస్థాపనలకు వివిధ తేదీలను నియతము చేయవచ్చును.

నిర్వచనములు.

2. ఈ చట్టములో, సందర్భగతమైన వైరుధ్యమేదేని ఉన్ననే తప్ప,-

(i) "సముచిత ప్రభుత్వము" అనగా కేంద్ర ప్రభుత్వ నియంత్రణలోని వ్యవస్థాపన లేక రైల్వే పరిపాలన లేక పెద్దతరహా ఓడరేవు లేక గని లేక తైల క్షేత్రమునకు సంబంధించి కేంద్ర ప్రభుత్వము అనియు మరియు అన్ని ఇతర సందర్భములో రాజ్య ప్రభుత్వము అనియు అర్థము.

(ii) "బాల" అనగా పదునాలుగు సంవత్సరముల వయస్సునిండని వ్యక్తి అని అర్థము.

(iii) "దినము" అనగా అర్ధరాత్రితో ప్రారంభమై ఇరువది నాలుగు గంటల కాలావధి అని అర్థము.

(iv) "వ్యవస్థాపన" అనుపదములో ఒక దుకాణము, వాణిజ్య వ్యవస్థాపన (సంస్థ) వర్క్ షాపు, క్షేత్రము, నైవాసిక హోటలు, రెస్టారెంటు, భోజన గృహము, థియేటరు లేక ఇతర ప్రజా మనోరంజక లేదా వినోద స్థలము చేరియుండును.

(v) ఆక్రమణదారుకు సంబంధించి "కుటుంబము" అనగా ఒక వ్యక్తి అని అర్థము. సందర్భానుసారము అట్టి వ్యక్తి యొక్క భార్య లేక భర్త మరియు వారి బిడ్డలు అట్టి వ్యక్తి యొక్క సోదరుడు లేక సోదరి అని అర్థము.

(vi) ఒక వ్యవస్థాపన లేదా వర్క్ షాపుకు సంబంధించి "ఆక్రమణదారు" అనగా ఆ వ్యవస్థాపన లేదా వర్క్ షాపు కార్యకలాపాలపై అంతిమ నియంత్రణ కలిగిన వ్యక్తి అని అర్థము.

(vii) "ఓడ రేవు ప్రాధికారి" అనగా ఒక ఓడరేవు నిర్వహించుచున్న ఏదేని ప్రాధికారము అని అర్థము.

(viii) "విహితపరచిన" అనగా 18వ పరిచ్ఛేదము క్రింద చేయబడిన నియమములు ద్వారా విహితపరచిన అని అర్థము.

(ix) "వారము" అనగా శనివారం రాత్రిలోని అర్థరాత్రి లేదా ఇన్-స్పెక్టరు ప్రత్యేక ప్రాంతమునకు వ్రాతమూలకంగా ఆమోదించినట్టి ఇతర రాత్రిలోని అర్థరాత్రితో ప్రారంభమైన ఏడు దినముల కాలావధి అని అర్థము.

1948 లోని 63వ చట్టము

(x) "వర్క్ షాపు" అనగా ఏదేని పారిశ్రామిక ప్రక్రియను కొనసాగించు (దాని పరిసరములతో సహా) ఏదేని ఆవరణ అని అర్థము. అయితే, తత్సమయమున ఫ్యాక్టరీల చట్టము, 1948 యొక్క 67వ పరిచ్ఛేదపు నిబంధనలు వర్తించుచున్న ఏ ఆవరణగాని ఇందులో చేరదు.

## భాగము-II

## కొన్ని వృత్తులు మరియు ప్రక్రియలలో బాలల ఉద్యోగములపై నిషేధము.

కొన్ని వృత్తులు, ప్రక్రియలలో బాలల ఉద్యోగములపై నిషేధము.

3. అనుసూచిలోని భాగము-ఏ లో పేర్కొనిన ఏవైనా వృత్తులలోగాని, మరియు ఇవే అనుసూచిలోని భాగము-బీ లో పేర్కొనిన ఏ ప్రక్రియల నిర్వహణకు సంబంధించిన ఏ వర్క్ షాప్ లోగాని బాలలను నియుక్తముచేయరాదు లేదా పని చేయుటకు అనుమతించరాదు.

అయితే ఈ పరిచ్ఛేదములోనున్నదేదియు ఆక్రమణదారు తన కుటుంబ సహాయముతో ఏదేని ప్రక్రియ జరుగుచున్న ఏదేని వర్క్ షాప్ కు లేక ప్రభుత్వముచే స్థాపించబడిన లేక దాని నుండి సహాయము లేక గుర్తింపు పొందుచున్న ఏదేని పాఠశాలకు వర్తించదు:

అనుసూచిని సవరించుటకు అధికారము.

4. కేంద్ర ప్రభుత్వము అధికారిక రాజపత్రములో అధిసూచన చేసిన పిమ్మట, తాను అట్లు చేయుటకు ఉద్దేశించిన నోటీసును మూడు మాసములకు తక్కువ కాకుండా అటువంటి మరియొక అధిసూచన ద్వారా అనుసూచికి ఏదేని వృత్తిని లేదా ప్రక్రియను చేర్చవచ్చును మరియు అటు పిమ్మట అనుసూచిని తదనుసారముగా సవరించబడినట్లుగా భావించబడవలెను.

బాలశ్రామికుల సాంకేతిక సలహా కమిటీ.

5.(1) కేంద్ర ప్రభుత్వము, అధికారిక రాజపత్రములో అధిసూచన ద్వారా, అనుసూచికి వృత్తులను మరియు ప్రక్రియలను చేర్చు నిమిత్తము కేంద్ర ప్రభుత్వమునకు సలహానిచ్చుటకు, (ఇందు ఇటు పిమ్మట ఈ పరిచ్ఛేదములో కమిటీగా పేర్కొనబడు) బాల శ్రామికుల సాంకేతిక సలహా కమిటీగా పిలువబడు ఒక సలహా కమిటీని ఏర్పాటు చేయవచ్చును.

(2) ఈ కమిటీ కేంద్ర ప్రభుత్వముచే నియమించబడు ఒక ఛైర్మను మరియు పదిమందికి మించనట్టి ఇతర సభ్యులతో కూడి ఉండవలెను.

(3) ఈ కమిటీ తాను అవసరమని భావించునపుడెల్లను సమావేశము కావలెను మరియు తన కార్యవిధానములను క్రమబద్ధీకరించుకొనుటకు అధికారము కలిగియుండును.

(4) కమిటీ, ఒకటి లేక అంతకుమించి ఉప కమిటీలను ఏర్పాటు చేయుట అవసరమని భావించినచో అది అట్లు చేయవచ్చును. మరియు కమిటీ ఏదేని అట్టి ఉప కమిటీలో సాధారణ లేక ప్రత్యేక విషయమును పర్యాలోచించుటకుగాను కమిటీ సభ్యుడు కానట్టి ఎవరేని వ్యక్తిని ఏదేని అట్టి ఉప కమిటీలో నియమించవచ్చును.

(5) ఛైర్మన్ మరియు ఇతర కమిటీ సభ్యుల పదవీకాలము మరియు అందులో ఏర్పడిన ఆకస్మిక ఖాళీలను భర్తీచేయు పద్ధతి మరియు వారికి చెల్లించ దగు భత్యములు ఏవేని ఉన్నచో వాటిని చెల్లించు పద్ధతి మరియు కమిటీ యొక్క సభ్యుడు కానట్టి ఎవరేని వ్యక్తిని దాని యొక్క ఏవేని ఉప కమిటీలలో సభ్యుడిగా నియామకము చేయుటకు లోబడి యుండవలసిన షరతులు మరియు నిర్బంధనలు విహితపరచబడినట్టివిగా ఉండవలెను.

## భాగము -III

## బాలల పనిచేయు పరిస్థితుల క్రమబద్ధీకరణ

భాగము వర్తింపు.

6. ఈ భాగపు నిబంధనలు 3వ పరిచ్ఛేదములో పేర్కొనబడిన వృత్తులు లేక ప్రక్రియలలో కొనసాగించబడని ఏదేని వ్యవస్థాపన లేక వ్యవస్థాపనా తరగతులకు వర్తించును.

పనిగంటలు మరియు కాలావధి.

7.(1) ఏ బాలుని గాని అట్టి వ్యవస్థాపన లేక వ్యవస్థాపన తరగతుల కొరకు విహిత పరచబడునట్టి పని గంటల సంఖ్యకు మించి ఏదేని వ్యవస్థాపనలో పనిచేయుటకు కోరరాదు మరియు అనుమతించరాదు.

(2) ప్రతిదినము పనిచేయు కాలావధిని మూడుగంటల కాలావధికి మించకుండునట్లు నిర్ణయించవలెను మరియు ఏ బాలుడుగాని విరామమునకు ముందు కనీసము ఒకగంట వరకు విశ్రాంతి లేనిదే మూడుగంటలకు మించి పనిచేయించరాదు.

(3) ఉప-పరిచ్ఛేదము(2) క్రింద ఒక బాలుని పని కాలావధిని,అతని విశ్రాంతి విరామము కాలావధితో కలుపుకొని ఏదేని దినమును పనికొరకు వేచియుండుటలో గడిపిన సమయముతోపాటు ఆరు గంటలకు మించకుండా ఉండునట్లు ఏర్పాటు చేయవలెను.

(4) ఏ బాలునిగాని రాత్రి 7 గంటల నుండి ఉదయము 8 గంటల మధ్య పనిచేయుటకు అనుమతించరాదు లేదా అట్లు పని చేయమని కోరరాదు.

(5) ఏ బాలునిగాని అదనపు కాలమునకు పనిచేయవలసినదిగా కోరరాదు లేక పనిచేయుటకు అనుమతించరాదు.

(6) ఏ బాలునిగాని ఏదేని దినమున మరొక వ్యవస్థాపన ఇదివరకే పని చేయుచున్న యెడల, ఆ దినమున అట్టి ఏదేని వ్యవస్థాపనలో పనిచేయవలసినదని కోరరాదు లేదా అనుమతించరాదు.

వారపు సెలవు దినములు.

8. ఒక వ్యవస్థాపనలో నియుక్తుడైన ప్రతి బాలుడిని, ప్రతి వారములో ఒక పూర్తి దినమును సెలవు దినముగా వాడుకొనుటకు అనుమతించవలెను. ఆ సెలవుదినమును ఆక్రమణదారు వ్యవస్థాపనలో బాగుగా కనబడు స్థలములో నోటీసును శాశ్వతముగా ప్రదర్శించి, ఆ విధముగా నిర్దిష్టపరచబడిన దినమును ఆక్రమణదారు మూడు మాసములలో ఒకపర్యాయమునకు మించి మార్పుచేయరాదు.

ఇన్ స్పెక్టరుకు నోటీసు.

9.(1) ఈ చట్టపు ప్రారంభ తేదీకి అవ్యవహిత పూర్వము ఒక బాలుడు నియుక్తుడైన లేక పని చేయుటకు అనుమతించబడిన ఒక వ్యవస్థాపనకు సంబంధించి ప్రతి ఆక్రమణదారు అట్టి వ్యవస్థాపన విషయములో, అట్టి ప్రారంభము నుండి ముప్పది దినముల కాలావధి లోపల అది ఏర్పాటైయున్న స్థానిక హద్దులయందుగల ఇన్-స్పెక్టరుకు, ఈ క్రింది వివరములతో కూడిన వ్రాత మూలకమైన ఒక నోటీసును పంపవలెను, అవేవనగా:-

(ఎ) వ్యవస్థాపన పేరు మరియు అది ఏర్పాటైయున్న స్థలము;

(బి) వ్యవస్థాపన యొక్క యాజమాన్యమును వాస్తవముగా కలిగియున్న వ్యక్తి పేరు;

(సి) వ్యవస్థాపనకు సంబంధించి సమాచారమును పంపవలసిన చిరునామా; మరియు

(డి) వ్యవస్థాపనలో నిర్వర్తించబడే వృత్తి లేక ప్రక్రియ స్వభావము.

(2) ఈ చట్టపు ప్రారంభ తేదీ తరువాత ఎవరేని బాలుని నియుక్తము చేయుటకు లేక పనిచేయుటకు అనుమతించు ఒక వ్యవస్థాపనకు సంబంధించి ప్రతి ఆక్రమణదారు అట్టి వ్యవస్థాపన విషయములో, అట్టి నియామకపు తేదీ నుండి ముప్పది దినముల కాలావధి లోపల అది ఏర్పాటైయున్న స్థానిక హద్దులయందు ఉన్న ఇన్ స్పెక్టరుకు, ఉప-పరిచ్ఛేదము (1) లో పేర్కొనిన వివరములు కలిగిన వ్రాత మూలకమైన ఒక నోటీసును పంపవలెను.

విశదీకరణ:- ఉప-పరిచ్ఛేదములు (1) మరియు (2)ల నిమిత్తము "ఒక వ్యవస్థాపనకు సంబంధించి ఈ చట్టపు ప్రారంభ తేదీ" అనగా అట్టి వ్యవస్థాపనకు సంబంధించి ఈ చట్టమును అమలులోనికి తెచ్చు తేది అని అర్థము.

(3) 7, 8 మరియు 9వ పరిచ్ఛేదములలో ఉన్నదేదియు ఆక్రమణదారు తన కుటుంబ సభ్యుల తోడ్పాటుతో నిర్వర్తించబడే ఏదేని ప్రక్రియ జరిగే ఏదేని వ్యవస్థాపనకు లేక ప్రభుత్వము నుండి సహాయమును లేక గుర్తింపును పొంది ఏర్పాటు చేయబడిన ఏదేని పాఠశాలకు వర్తించవు.

వయస్సుకు సంబంధించిన వివాదములు.

10. ఒక వ్యవస్థాపనలో నియుక్తుడైన లేక పనిచేయుటకు అనుమతిం చబడిన ఎవరేని బాలుని వయస్సుకు సంబంధించి ఇన్ స్పెక్టరుకు మరియు ఆక్రమణదారుకు మధ్య ఏదేని ప్రశ్న ఉత్పన్నమైన యెడల, అట్టి బాలుని వయస్సుకు సంబంధించి విహిత వైద్య ప్రాధికారము మంజూరు చేసిన సర్టిఫికేటు లేనప్పుడు ఇన్ స్పెక్టరు నిర్ణయము కొరకు విహిత వైద్య ప్రాధికారమునకు ఆ ప్రశ్నను నిర్దేశించవలెను.

రిజిస్టరు నిర్వహణ.

11. ఏదేని వ్యవస్థాపనలో నియుక్తుడైన లేక పనిచేయుటకు అనుమతించబడిన బాలల విషయములో ప్రతి ఆక్రమణదారు అన్ని పనివేళలయందును లేక ఏదేని అట్టి వ్యవస్థాపనలో పని జరుగుతున్నప్పుడు ఇన్ స్పెక్టరు తనిఖీచేయు నిమిత్తము ఈ క్రిందివి తెలియచేయు ఒక రిజిస్టరును నిర్వహించ వలెను,-

(ఎ) ఆ విధముగా నియుక్తుడైన లేక పనిచేయుటకు అనుమతించబడిన ప్రతి బాలుని పేరు మరియు పుట్టిన తేదీ;

(బి) ఎవరేని అట్టి బాలుని పని గంటలు మరియు కాలావధులు మరియు అతడు హక్కుకలిగి వుండెడి విశ్రాంతి విరామములు;

(సి) ఎవరేని అట్టి బాలుని పని స్వభావము; మరియు

(డి) విహితపరచబడునట్టి ఇతర వివరములు.

3వ మరియు 14వ పరిచ్ఛేదముల సంక్షిప్తిని కలిగి వుండే నోటీసును ప్రదర్శించుట.

12. ప్రతి రైల్వే పాలన, ప్రతి ఓడరేవు ప్రాధికారము, మరియు ప్రతి ఆక్రమణదారు 3వ మరియు 14వ పరిచ్ఛేదముల సంక్షిప్తిని స్థానిక భాషలోనూ మరియు ఇంగ్లీషు భాషలోనూ తన రైల్వేలోని ప్రతి స్టేషను లేదా ఓడరేవు హద్దుల లోపల లేక సందర్భాను సారము పని స్థలములో బాగుగా కనబడునదైన మరియు అందుబాటులో వుండే ప్రదేశములో ఒక నోటీసును ప్రదర్శించునట్లు చేయవలెను.

ఆరోగ్యము మరియు భద్రత.

13.(1) సముచిత ప్రభుత్వము, ఏదేని వ్యవస్థాపన లేక వ్యవస్థాపనల తరగతులలో నియుక్తుడైన లేక పనిచేయుటకు అనుమతించబడిన బాలల ఆరోగ్యము మరియు భద్రత కొరకు అధికార రాజపత్రములో అధిసూచన ద్వారా నియమములు చేయవచ్చును.

(2) పై నిబంధనల సాధారణతకు భంగము వాటిల్లకుండా, సదరు నియమములు ఈ క్రింది అన్నీ లేక ఏవేని విషయములను నిబంధించవచ్చును, అవేవనగా:-

(ఎ) పని స్థలములో శుభ్రత మరియు చికాకు నుండి విముక్తి;

(బి) వ్యర్థ పదార్థము మరియు వ్యర్థ ద్రవ పదార్థముల తొలగింపు;

(సి) వాయు ప్రసరణ మరియు ఉష్ణోగ్రత;

(డి) దుమ్ము మరియు పొగ;

(ఇ) కృత్రిమ తేమదనం;

(ఎఫ్) వెలుతురు;

(జి) త్రాగునీరు;

(హెచ్) మరుగుదొడ్లు మరియు మూత్రశాలలు;

(ఐ) ఉమ్మి తొట్టెలు;

(జె) యంత్రముల చుట్టూ కంచెవేయుట;

(కె) చలనములోనున్న యంత్రము వద్ద లేక దాని సమీపమున పని;

(ఎల్) అపాయకరమైన యంత్రముల వద్ద బాలలను నియుక్తము చేయుట;

(ఎమ్) అపాయకరమైన యంత్రములపై బాలలను నియుక్తము చేయుటకు సంబంధించిన అనుదేశములు, శిక్షణ మరియు పర్యవేక్షణ;

(ఎన్) విద్యుచ్ఛక్తిని ఆపివేయు సాధనము;

(ఓ) స్వయంఛాలక యంత్రములు;

(పి) క్రొత్త యంత్రములు సులభముగా కదులునట్లు చేయుట;

(క్యు) నేల, మెట్లు మరియు ప్రవేశ సాధనములు;

(ఆర్) గోతులు, సంపులు, నేలలో కన్నములు మొదలైనవి;

(ఎస్) అత్యధిక బరువులు;

(టి) కళ్ళకు రక్షణ;

(యు) ప్రేలుడు లేక మండు స్వభావముగల ధూళి, వాయువు మొదలైనవి;

(వి) అగ్నిప్రమాదము సంభవించినపుడు ముందు జాగ్రత్తలు;

(డబ్ల్యు) భవనముల నిర్వహణ; మరియు

(ఎక్స్) భవనముల మరియు యంత్రముల భద్రత.

## భాగము - IV

## వివిధ విషయములు

పెనాల్టీలు.

14.(1) 3వ పరిచ్ఛేదపు నిబంధనలను ఉల్లంఘిస్తూ పనిచేయుటకు ఎవరేని బాలుని నియుక్తము చేయుటకు లేక పనిచేయుటకు అనుమతించు వారెవరైననూ మూడు మాసములకు తక్కువ కాని అయితే ఒక సంవత్సరము వరకు వుండగల కాలావధికి కారావాసముతోను లేక పదివేల రూపాయలకు తక్కువగాని అయితే ఇరువదివేల రూపాయల వరకు ఉండగల జరిమానాతోను లేక రెంటితోనూ శిక్షింపబడదగి యుండవలెను.

(2) 3వ పరిచ్ఛేదము క్రింది అపరాధమునకు దోషస్థాపితుడై అటువంటి అపరాధమునే తరువాత చేసిన వారెవరైనను ఆరుమాసములకు తక్కువకాని అయితే రెండు సంవత్సరముల వరకు ఉండగల కాలావధికి కారావాసముతో శిక్షింపబడదగి యుండవలెను.

(3) (ఎ) 9వ పరిచ్ఛేదము ద్వారా అపేక్షించిన విధముగా నోటీసు యిచ్చుటకు విఫలుడైన; లేక

(బి) 11వ పరిచ్ఛేదము ద్వారా అపేక్షించిన రిజిష్టరును నిర్వహించుటలో విఫలుడైన లేక అట్టి ఏదేని రిజిష్టరులో ఏవేని తప్పుడు నమోదులు చేసిన; లేక

(సి) 12వ పరిచ్ఛేదము ద్వారా అపేక్షించినట్లుగా 3వ పరిచ్ఛేదపు మరియు ఈ పరిచ్ఛేదపు సంక్షిప్తిని కలిగియున్న నోటీసును ప్రదర్శించుటలో విఫలుడైన; లేక

(డి) ఈ చట్టపు ఏవేని ఇతర నిబంధనలు లేక దానిక్రింద చేయబడిన నియమములను పాటించుటలో విఫలుడైన లేక ఉల్లంఘించిన వారెవరైననూ ఒక నెల వరకు ఉండగల కాలావధికి సాధారణ కారావాసముతోను లేక పదివేల రూపాయల వరకు వుండగల జరిమానాతోనూ లేక రెంటితోను శిక్షింపబడదగి యుండ వలెను.

పెనాల్టీలకు సంబంధించిన కొన్ని శాసనముల వర్తింపును తూర్పుచేయుట.

15.(1) ఎవరేని వ్యక్తి దోషిగా కనుగొనబడి, ఉప-పరిచ్ఛేదము (2)లో పేర్కొనబడిన ఏవేని నిబంధనలను ఉల్లంఘించినందుకు అపరాధిగా దోషస్థాపితుడైన యెడల అతడు ఈ చట్టపు 14వ పరిచ్ఛేదము యొక్క ఉప-పరిచ్ఛేదములు (1) మరియు (2)లలో నిబంధించి నట్టి పెనాల్టీలకే పాత్రుడై యుండునుగాని, ఆ నిబంధ నలు కలిగియున్న చట్టముల క్రింద కారాదు.

(2) ఉప-పరిచ్ఛేదము (1)లో నిర్దేశింపబడిన నిబంధనలు ఈక్రింద పేర్కొనబడిన నిబంధనలై ఉన్నాయి:-

1948లోని 63వ చట్టము.
(ఎ) ఫ్యాక్టరీల చట్టము, 1948 యొక్క 67వ పరిచ్ఛేదము;

1952లోని 35వ చట్టము.
(బి) గనుల చట్టము, 1952 యొక్క 40వ పరిచ్ఛేదము;

1958లోని 44వ చట్టము.
(సి) వాణిజ్య నౌకా చట్టము, 1958 యొక్క 109వ పరిచ్ఛేదము; మరియు

1961లోని 27వ చట్టము.
(డి) మోటారు రవాణా శ్రామికుల చట్టము, 1961 యొక్క 21వ పరిచ్ఛేదము;

అపరాధములకు సంబంధించిన ప్రక్రియ.

16. (1) ఎవరేని వ్యక్తి, పోలీసు అధికారి లేదా ఇన్ స్పెక్టరు, సమర్థ అధికారిత పరిధిగలిగిన ఏదేని న్యాయస్థానములో ఈ చట్టము క్రింద జరిగిన ఏదేని అపరాధముపై ఫిర్యాదును దాఖలు చేయవచ్చును.

(2) ఈ చట్టము ప్రయోజనముల నిమిత్తము విహితపరచబడిన వైద్య ప్రాధికారి మంజూరుచేసిన బాలుని వయస్సుకు సంబంధించి ప్రతి ధ్రువపత్రము ఆ బాలుని వయస్సుకు సంబంధించి నిశ్చాయక సాక్ష్యముగా ఉండవలెను.

(3) ఈ చట్టము క్రింది ఏదేని అపరాదమును మెట్రోపాలిటన్ మెజస్ట్రేటు లేదా మొదటి తరగతి మెజస్ట్రేట్ హోదా కంటే తక్కువ కానట్టి ఏ న్యాయ స్థానము గాని విచారణ జరుపరాదు.

ఇన్ స్పెక్టర్ల నియామకము. 1860లోని 45వ చట్టము

17. ఈ చట్టము యొక్క నిబంధనలను పాటింపజేయు నిమిత్తం సముచిత ప్రభుత్వము ఇన్-స్పెక్టర్లను నియమించవచ్చును మరియు అట్లు నియమింపబడిన ఎవరేని ఇన్-స్పెక్టర్ భారతశిక్షా స్మృతి యొక్క అర్థములోపల పబ్లికు సేవకుడిగా భావింపబడవలెను.

నియమములను చేయుటకు అధికారము.

18.(1) ఈ చట్టము యొక్క నిబంధనలను అమలుచేయు నిమిత్తము సముచిత ప్రభుత్వము పూర్వప్రచురణ షరతులకు లోబడి అధికార రాజపత్రములో అధిసూచన ద్వారా నియమములను చేయవచ్చును.

(2) ప్రత్యేకముగాను మరియు పైన పేర్కొనబడిన అధికారము యొక్క సాధారణతకు భంగము వాటిల్లకుండా ఈ క్రింది అన్ని లేక ఏవేని విషయముల కొరకు అట్టి నియమములు నిబంధించవచ్చును, అవేవనగా:-

(ఎ) బాలశ్రామికుల సాంకేతిక సలహా కమిటీ యొక్క ఛైర్మన్ మరియు సభ్యుల పదవీకాలము, ఆకస్మిక ఖాళీల భర్తీ మరియు వారికి చెల్లించదగు భత్యములు మరియు 5వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (5) క్రింద ఒక ఉప-కమిటీకి సభ్యుడు కానట్టి ఒక వ్యక్తిని నియమించుటకు ఉండవలసిన షరతులు మరియు నిర్బంధనలు.

(బి) 7వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (1) క్రింద ఒక బాలుని పనిచేయ వలసినదని కోరదగు లేదా చేయుటకు అనుమతించదగు గంటల సంఖ్య;

(సి) ఉద్యోగములో ఉన్న లేదా ఉద్యోగమును పొందగోరు యువకులకు వయస్సు ధ్రువపత్రమును మంజూరుచేయుట, అట్టి ధ్రువ పత్రమును జారీచేయదగు వైద్య ప్రాధికారులు, అట్టి ధ్రువపత్రముల ప్రరూపము, వాటికి విధించుటకు ఛార్జీలు మరియు వాటిని జారీచేయదగు రీతి;

అయితే, సంబంధిత ప్రాధికారి సంతృప్తికరమైనదిగా భావించిన, వయస్సు సాక్ష్యముతోకూడిన దరఖాస్తు సమర్పించినట్లయితే, ఏదేని అట్టి ధ్రువపత్రము జారీ చేయుటకు ఎట్టి ఛార్జీ వసూలు చేయరాదు.

(డి) 11వ పరిచ్ఛేదము క్రింద నిర్వహించబడు రిజిస్టరు లో ఉండవలసిన ఇతర వివరములు.

పార్లమెంటు లేదా రాజ్య శాసనమండలి సమక్షమునందు ఉంచబడు నియమములు మరియు అధిసూచనలు.

19.(1) ఈ చట్టము క్రింద కేంద్ర ప్రభుత్వము చేసిన ప్రతి నియమమును మరియు 4వ పరిచ్ఛేదము క్రింద జారీచేసిన ప్రతి అధిసూచనను, దానిని చేసిన లేక జారీచేసిన పిమ్మట వీలైనంత వెంటనే పార్లమెంట ప్రతిసదనము సమక్షములో అది అధివేశనములో నున్నపుడు ముప్పది దినముల కాలావధిపాటు ఉంచవలెను. ఆ కాలావధి ఒకే అధివేశన ములలోగాని రెండు లేక అంతకుమించి వరుసగా వచ్చు అధివేశనములోగాని చేరియుండ వచ్చును మరియు అట్లు ఉంచబడిన అధివేశనములోగాని, దానికి అవ్యవహితానంతరము వచ్చు అధివేశనము ముగియుటకు పూర్వము ఉభయసదనములు ఆ నియమములో లేక అధిసూచనలో ఏదేని మార్పుచేయుటకు అంగీకరించినచో, లేక ఆ నియమమును లేక అధిసూచనను చేయరాదని ఉభయసదనములు అంగీకరించినచో, అటు పిమ్మట ఆ నియమము లేక అధిసూచన అట్లు మార్పుచేసిన రూపములో మాత్రమే ప్రభావము కలిగి యుండును లేక సందర్భానుసారముగ వాటిని సదనముల ముందు ఉంచుటకు విఫలమైన ప్పుడు అవి ప్రభావరహితమైయుండును; అయినప్పటికినీ అట్టి మార్పుగాని రద్దు గాని అంతకు పూర్వము ఆ నియమము లేక అధిసూచన క్రింద చేసియుండిన దేని శాసనమాన్యతకైనను భంగము కలిగించదు.

(2) ఈ చట్టము క్రింద రాజ్య ప్రభుత్వము చేసిన ప్రతి నియమమును దానిని చేసిన వెంటనే వీలైనంత తొందరగా రాజ్య శాసనమండలి సమక్షమున ఉంచవలెను.

శాసనము యొక్క కొన్ని ఇతర నిబంధనలు ప్రతిబంధకముకావు.
1948లోని 63వ చట్టము.
1951లోని 69వ చట్టము.
1952లోని 35వ చట్టము.

20. 15వ పరిచ్ఛేదములోని నిబంధనలకులోబడి, ఈ చట్టపు నిబంధనలు మరియు దానిక్రింద చేయబడిన నియమములు మరియు ఫ్యాక్టరీల చట్టము, 1948, ప్లాంటేషన్ శ్రామికుల చట్టము, 1951 మరియు గనుల చట్టము, 1952 యొక్క నిబంధనలకు అదనముగా ఉండును మరియు న్యూనపరచనివిగా ఉండును.

J-152-17

ఇబ్బందులను తొలగించు అధికారము.

21.(1) ఈ చట్టపు నిబంధనలను అమలుచేయుటలో ఏదేని ఇబ్బంది ఏర్పడినచో కేంద్ర ప్రభుత్వము ఆ చిక్కును తొలగించుటకు ఆవశ్యకమని లేక ఉపయుక్తమని తోచునట్టియు ఈ చట్టపు నిబంధనలకు అసంగతముగా లేకుండునట్టి నిబంధనలను అధికార రాజపత్రములో ప్రచురించబడిన ఉత్తరువు ద్వారా చేయవచ్చును.

అయితే, ఈ చట్టము రాష్ట్రపతి ఆమోదము పొందిన తేదీ నుండి మూడు సంవత్సరముల కాలావధి ముగిసిన తరువాత అట్టి ఏ ఉత్తరువునుగాని చేయరాదు.

(2) ఈ పరిచ్ఛేదము క్రింద చేయబడిన ప్రతి ఉత్తరువు దానిని చేసిన వెంటనే సాధ్యమైనంత త్వరగా పార్లమెంటు సదనముల సమక్షమునందుంచవలెను.

రద్దు మరియు వ్యావృత్తులు. 1938లోని 26వ చట్టము.

22.(1) బాలల ఉద్యోగ చట్టము, 1938 ని ఇందుమూలంగా రద్దు చేయడమైనది.

(2) అట్టి రద్దుతో నిమిత్తము లేకుండా, అట్లు రద్దు చేయబడిన ఈ చట్టము క్రింద చేసిన దేనినైనను లేదా తీసుకున్న చర్యను లేదా చేయబడుటకు లేక తీసుకొన్నట్లు తాత్పర్యమిచ్చు ఏదేని చర్య ఈ చట్టములోని నిబంధనలకు అసంగతముగా లేనంత మేరకు ఈ చట్టపు సంబంధిత నిబంధనల క్రింద చేసిన లేదా తీసుకొన్న చర్యగా భావించబడవలెను.

1948లోని 11వ చట్టమునకు సవరణ. 2001లోని 30వ చట్టము.

23. రద్దు మరియు సవరణ చట్టము, 2001 యొక్క 2వ పరిచ్ఛేదము మరియు మొదటి అనుసూచి ద్వారా 3-9-2001 నుండి రద్దుచేయబడినది.

1951లోని 69వ చట్టమునకు సవరణ. 2001లోని 30వ చట్టము.

24. రద్దు మరియు సవరణ చట్టము, 2001 యొక్క 2వ పరిచ్ఛేదము మరియు మొదటి అనుసూచి ద్వారా 3-9-2001 నుండి రద్దుచేయబడినది.

1958లోని 44వ చట్టమునకు సవరణ. 2001లోని 30వ చట్టము.

25. రద్దు మరియు సవరణ చట్టము, 2001 యొక్క 2వ పరిచ్ఛేదము మరియు మొదటి అనుసూచి ద్వారా 3-9-2001 నుండి రద్దుచేయబడినది.

1961లోని 27వ చట్టమునకు సవరణ. 2001లోని 30వ చట్టము.

26. రద్దు మరియు సవరణ చట్టము, 2001 యొక్క 2వ పరిచ్ఛేదము మరియు మొదటి అనుసూచి ద్వారా 3-9-2001 నుండి రద్దుచేయబడినది.

## అనుసూచి

(3వ పరిచ్ఛేదమును చూడుడు)

### భాగము - ఏ

### వృత్తులు.

ఈ క్రింది వాటికి సంబంధించిన ఏదేని వృత్తి-

(1) రైలు ద్వారా ప్రయాణీకులను, సరుకులను లేక తపాలాను రవాణాచేయుట;

(2) బూడిదను ఎత్తుట, బూడిద గుంటను శుభ్రము చేయుట లేక రైల్వే ప్రాంగణములలో భవన నిర్మాణపు పనిని చేపట్టుట;

(3) విక్రయదారు లేక ఆ వ్యవస్థాపన యొక్క ఎవరేని ఉద్యోగి ఒక ప్లాటు ఫార్మ్ నుండి మరియొక ప్లాటుఫార్మ్ నకు కదలిక లేక కదులుతున్న రైలుబండి లోనికి వెళ్లుట లేక వెలుపలకు వచ్చుట వంటివి కూడి యున్న వాటితో సహా రైల్వే కాటరింగులోని దుకాణములోపని;

(4) రైల్వే స్టేషను నిర్మాణమునకు సంబంధించిన పని లేధా రైల్వేలైనుల మధ్య లేక దాని సమీపములో జరుగు ఏదేని అట్టి పని.

(5) ఏదేని ఓడరేవు హద్దులోనున్న ఓడరేవు ప్రాధికారము;

(6) తాత్కాలిక లైసెన్సును కలిగియుండి బాణాసంచా మరియు ప్రేలుడు వస్తువుల విక్రయమునకు సంబంధించిన పని;

(7) జంతువధ శాల;

(8) ఆటోమొబైల్, వర్క్ షాప్ మరియు గ్యారేజీలు ;

(9) ఫౌండ్రీలు;

(10) విష లేక మండు స్వభావంగల పదార్థం లేక ప్రేలుడు పదార్థములతో వ్యవహరించుట;

(11) చేనేత మరియు విద్యుత్ మగ్గాల పరిశ్రమ;

(12) గనులు (భూగర్భ మరియు నీటి అడుగున) మరియు బొగ్గు గనులు;

(13) ప్లాస్టిక్కు యూనిట్లు మరియు ఫైబర్ గ్లాసు వర్క్ షాపులు;

### భాగము - బీ

### ప్రక్రియలు.

(1) బీడీ తయారీ.

(2) సన్నాహక మరియు ఆనుషంగిక ప్రక్రియతో సహా తివాచీల అల్లిక.

(3) సిమెంటును సంచులలో నింపుటతో సహా సిమెంటు తయారీ.

(4) సన్నాహక మరియు ఆనుషంగిక ప్రక్రియతోసహా వస్త్రములపై ముద్రణ, రంగులద్దుట, అల్లిక.

(5) అగ్గిపెట్టెలు, ప్రేలుడు పదార్థములు మరియు బాణాసంచా తయారీ.

(6) అభ్రకమును కోయుట మరియు విడదీయుట.

(7) లక్కతయారీ.

(8) సబ్బుల తయారీ.

(9) చర్మశోధన.

(10) ఉన్నిని శుభ్రపరచుట.

(11) గ్రానైటు రాళ్లను ప్రాసెస్ చేయుట మరియు పాలిషింగ్ చేయుటతో సహా భవనము మరియు నిర్మాణ పరిశ్రమ.

(12) బలపములు (ప్యాకింగుతో సహా) తయారుచేయుట.

(13) అగేటు (ఒక తరహా రాయి) ఉత్పత్తుల తయారీ.

(14) సీసము, మెర్క్యురీ, మాంగనీసు, క్రోమియమ్, కాడ్మియమ్, బెంజీను, క్రిమిసంహారక మందులు మరియు సిమెంటు రేకులు వంటి విష లోహములు మరియు పదార్థములను ఉపయోగిస్తూ తయారుచేయు ప్రక్రియ.

(15) ఫ్యాక్టరీల చట్టము, 1948 (1948లోని 63వ చట్టము) యొక్క 2 (సిబి) పరిచ్ఛేదములో నిర్వచింపబడిన 'అపాయకర ప్రక్రియ' మరియు 87వ పరిచ్ఛేదము క్రింది నియమములలో అధిసూచించబడిన 'ప్రమాదకరమైన ప్రక్రియ'.

(16) ఫ్యాక్టరీల చట్టము, 1948 (1948లోని 63వ చట్టము) యొక్క 2 (కె)(iv) పరిచ్ఛేదము క్రింద నిర్వచింపబడిన ముద్రణ.

(17) జీడి మరియు జీడి గింజలను ఒలుచుట మరియు ప్రాసెస్ చేయుట.

(18) ఎలక్ట్రానిక్ పరిశ్రమలలో సోల్డరింగు చేయు ప్రక్రియలు.

(19) అగరుబత్తీల తయారీ.

(20) ఆనుషంగికమైన ప్రక్రియలతోసహా ఆటోమొబైలు మరమ్మత్తులు మరియు నిర్వహణ, అవేవనగా, వెల్డింగు, లేథ్ పని, డెంట్ బీటింగ్ మరియు రంగులు వేయుట.

(21) ఇటుక బట్టీలు మరియు పైకప్పు పెంకుల యూనిట్లు.

(22) ప్రత్తిని వడకుట, ప్రాసెస్ చేయుట మరియు అల్లిక వస్తువుల ఉత్పత్తి.

(23) డిటర్జెంటుల తయారీ.

(24) ఫాబ్రికేషను వర్క్ షాపులు (లోహ మరియు లోహము కానివి).

(25) వజ్రములను కోయుట మరియు పాలిష్ చేయుట.

(26) క్రోమైట్ మరియు మాంగనీసు ఖనిజముల నిర్వహణ.

(27) జనపనార తయారీ మరియు పీచు తయారీ.

(28) సున్నపు బట్టీలు మరియు సున్నము తయారీ.

(29) తాళాలు తయారుచేయుట.

(30) గ్రాహణము, వెల్డింగు చేయు మరియు లోహపు నిర్మాణములలో సీసము పూత యొక్క కోత, సిలికేటు వెల్డింగు లేదా గాల్వనైజు చేయు లేదా సిలికేటు పూతవేసిన పాలివినిల్ క్లోరైడు, (చేతి ద్వారా) కలిపిన క్లిస్టర్ గ్లాస్ మాస్ సీసమును పొడిచేయు లేక తుక్కుగా మార్చు, కరిగించు లేదా సీసము యొక్క ఎనామిలింగు చేయు వర్క్ షాపులు, సీసపుగని త్రవ్వకము, ప్లంబింగు, కేబుల్ తయారుచేయు, తీగ ప్రత్యేకింపు, సీసము కాస్టింగు, ముద్రణ వర్క్ షాపులో పౌండింగ్ రకాలు, నిలువ రకపు సెట్టింగ్‌లు, కార్లను అసెంబుల్ చేయుట, గుండు తయారీ మరియు సీసము గ్లాసు ప్రహారం యొక్క ప్రాధమిక మరియు ద్వితీయ సీసమును తయారీ ప్రక్రియలకు గురిచేయుట.

(31) సిమెంటు పైపుల, సిమెంటు ఉత్పత్తుల తయారీ మరియు ఇతర సంబంధిత పని.

(32) గాజులు, ఫ్లోరోసెంటు గొట్టములు, బల్బులు మరియు అటువంటి ఇతర గ్లాసు ఉత్పత్తులతో సహా గ్లాసు మరియు గ్లాసు వస్తువుల తయారీ.

(33) అద్దకపు రంగులు మరియు అద్దకపు రంగు ద్రవ్యముల తయారీ.

(34) పురుగుల మందులు మరియు క్రిమిసంహారక మందుల తయారీ లేక నిర్వహణ.

(35) అరిగిపోవు మరియు విషపదార్ధముల తయారీ లేక ప్రాసెస్ చేయుట మరియు నిర్వహణ, లోహశుద్ధి మరియు ఫోటో రూపుదిద్దుట మరియు ఎలక్ట్రానిక్ పరిశ్రమలో సోల్డరింగుచేయు ప్రక్రియలు.

(36) మండే బొగ్గు మరియు బొగ్గు బిక్వెట్ల తయారీ.

(37) సింథటిక్ వస్తువులు, రసాయనములు మరియు తోలునకు ప్రత్యక్షీకరణతో కూడిన ఆట వస్తువుల తయారీ.

(38) ఫైబరు గ్లాసు మరియు ప్లాస్టికులను మలచుట మరియు ప్రాసెస్ చేయుట.

(39) నూనెను వెలికితీసి, శుద్ధిచేయుట.

(40) కాగితము తయారీ.

(41) మట్టి కుండల మరియు పింగాణి పరిశ్రమ.

(42) అన్ని రకముల ఇత్తడి వస్తువులను పాలీష్ చేయుట, మలచుట, కోయుట, వెల్డింగుచేయుట మరియు తయారీ.

(43) ట్రాక్టర్లు, మార్పిడి, మరియు ఆరబెట్టు వ్యవసాయ ప్రక్రియలో యంత్రములను వాడుట మరియు చాఫ్ కోత.

(44) అంపపు మిల్లు - అన్ని ప్రక్రియలు.

(45) పట్టు పురుగుల ప్రాసెసింగు.

(46) స్కిన్నింగు, డైయింగు మరియు తోళ్లు మరియు తోళ్ల ఉత్పత్తుల తయారీ కొరకైనట్టి ప్రక్రియలు.

(47) రాయిని పగులగొట్టుట మరియు చిన్నచిన్న ముక్కలుగా చేయుట.

J-152-18

(48) పొగాకు తయారీ, పొగాకు పేస్టుతో సహా పొగాకు ప్రక్రియలు మరియు ఏదేని రూపములోనున్న పొగాకు నిర్వహణ.

(49) బైరుతయారీ, మరమ్మతు, రిట్రేడు చేయుట మరియు గ్రాఫైటు బెనిఫికేషన్.

(50) పాత్రల తయారీ, పాలిష్ చేయుట మరియు లోహము నునుపు చేయుట.

(51) జరీ తయారీ (అన్ని ప్రక్రియలు).

(52) ఎలక్ట్రోప్లేటింగు.

(53) గ్రాఫైటును పొడిచేయుట మరియు అనుబంధ ప్రక్రియ.

(54) లోహమును సాన పెట్టుట మరియు మెరుగులు దిద్దుట.

(55) వజ్రమును కోయుట మరియు పాలీష్ చేయుట.

(56) గనుల నుండి పలకలను బయటకు తీయుట.

(57) చెత్తను ఎత్తుట మరియు మురుగును శుభ్రపరచుట.